T/AP/2024/0929/688/1180




# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 244 ఎడిటర్ : జి.రాజేష్ మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు : 6 వెల రూ. 4.00



## సంక్షేమహాస్టళ్లకు

# సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్ **ఐఎన్‌బి టైమ్స్ :** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల




ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల

ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష

మిగతా 2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు



హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక కు సంబం ధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబం ధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది. నామి నేషన్లను స్వీకరిం చడానికి చివరి తేదీ అక్టోబర్ 21 మంగళవారంగా నిర్ణయించింది. . అలాగే నామినేషన్ల పరిశీలన 22 బుధవారం నాడు అక్టోబర్

మిగతా 2లో



## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన

- పార్లమెంటులో ప్రసంగం..
- స్వాగతించిన ఎంపిలు
- ప్రధాని నెతన్యాహుకు ట్రంప్ అభినందనలు
- అమెరికా అండ ఎల్లవేళలా ఉంటుందని హామీ

2లో

## అద్భుతంగా మేడారం అభివృద్ధి

- గడువు లోగా పనులు పూర్తి చేయాల్సిందే
- మంత్రి సీతక్కతో కలసి మేడారం పనులపై సమీక్ష
- 70 కోట్ల కాంట్రాక్ట్ కోసం కక్కుర్తి పడే మనిషిని కాదు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్య




## జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

- బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరును ప్రజలు గుర్తించారు
- బిజెపికే గెలుపు అవకాశాల ఉన్నాయి
- నేడు అభ్యర్థిని ప్రకటిస్తామన్న రామచంద్రరావు



హైదరాబాదుు **ఐఎన్‌బి టైమ్స్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల ఖరారుపై సన్నాహాలు మరింత దూకుడును పెంచాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. అనేక మంది విద్యావంతులు, మేధావులు బీజేపీలో చేరుతున్నారని.. మంగళవారం నాటికి జూబ్లీహిల్స్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రామచందర్‌రావు మీడియాతో

మిగతా 2లో


## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

- ఏపని చేయాలన్నా పర్సెంటీజీలు వసూళ్లు
- కాంగ్రెస్ రాకతో అభివృద్ధి వెనక్కి
- ఉప ఎన్నికలో జూబ్లీహిల్స్ సురుకు తగలాలి
- పార్టీ కార్యకర్తల భేటీలో హరీష్ రావు



## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

- ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోతే ఎలా
- పరకామణి విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం



## ప్రధాని మోడీతో చంద్రబాబుభేటీ

### ఎపి పర్యటనకు ప్రత్యేకంగా ఆహ్వానం



న్యూఢిల్లీ,**ఐఎన్‌బి టైమ్స్ :**

ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు ఈ భేటీ జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సీఎం వెంట కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవ రాయలు ఉన్నారు. కర్నూలులో ఈ నెల 16న 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి, విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు ప్రధానిని చంద్రబాబు ఆహ్వానిం చారు. ప్రజాసేవలో 25

- మిగతా 2లో పేజిలో

## పోలీసుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే పోటీలు

అమరావతి,అఖిల భారత పోలీస్ పవర్ లిఫ్టింగ్ క్లస్టర్ పోటీలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఐదు రోజుల పాటు రెండు ప్రాంతాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోలీసుల క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గత ఏడాది ఈ పోటీలు ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సారిగా పోటీలు జరగటం శుభ పరిణామమన్నారు. పవర్ లిఫ్టింగ్‌తో పాటు, యోగా పోటీలను నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యోగాలో రాష్ట్రం గిన్నిస్ బుక్ సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి 1011 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

జరుగుతుంది. అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీగా అక్టోబర్ 24 శుక్రవారంగా నిర్ణయించారు. పోలింగ్ నవంబర్ 11న నిర్వహిస్తారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరిపి అదేరోజు ఫలితం ప్రకటిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను షేక్‌పేట్ తాసీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. నామినేషన్లను ఫారం-2బిలో దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి తప్పనిసరిగా ఫారం-26లో అఫిడవిట్‌ను సమర్పించాలి. అన్ని పత్రాలపై అభ్యర్థి సంతకం, నోటరీ సంతకం, నోటరీ సీల్‌తో నోటరైజ్ చేయాలి. అక్టోబర్ 19 ఆదివారం, అక్టోబర్ 20 దీపావళి తేదీల్లో పబ్లిక్ సెలవులు కారణంగా నామినేషన్లను స్వీకరించబడవు. ఇక ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి కనీసం 25 సంవత్సరాలు నిండి ఉండాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులకు నియోజకవర్గానికి చెందిన ఒక్క ఓటరు ప్రపోజర్‌గా ఉండాలి

ఇతర అభ్యర్థులకు మాత్రం నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రపోజర్లుగా ఉండాలి. అలాగే సెక్యూరిటీ డిపాజిట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీకి రూ.10,000, ఎస్సీ/ఎస్టీ కేటగిరీకి కుల ధృవీకరణ పత్రంతో పాటు రూ.5,000 నగదు చెల్లించాలి.

## అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ

హైదరాబాద్,అక్టోబర్13 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను అత్యంత అవినీతి రాష్ట్రంగా మార్చేశారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. ఏ పని జరగాలన్నా కాంగ్రెస్ నేతలు కమిషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. రహమత్‌నగర్‌లో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయి. మా హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదు. ఔషధాలు కూడా ఉండటం లేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారు.. పెద్దలవి కూల్చడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని.. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అందుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు

## యుద్ధవిరమణ వేళ ఇజ్రాయిల్‌లో ట్రంప్ పర్యటన



టెల్అవీవ్,అక్టోబర్13 హమాస్‌తో యుద్ధ విరమణను స్వాగతిస్తూ, ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసించారు. థాంక్యూ వెరీమచ్ బీబీ, గొప్పపని చేశావని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును పొగిడారు. రెండేళ్లుగా తమ చెరలో ఉన్న బందీలను హమాస్ విడిచిపెట్టిన తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ.. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఉదయిస్తోంది. ఈ పవిత్ర భూమిలో శాంతి వీచికలు వీస్తుండగా ఆకాశం నిర్మలంగా మారింది. తుపాకులు మూగబోయాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైంది. బందీలు తిరిగివచ్చారు. ఈ మాట చెప్పడం ఎంతో బాగుంది. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి మేం సమయాన్ని వృథా చేస్తున్నామని చాలామంది అన్నారు.

కానీ మేం సాధించాం అని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధంలో యూదులపై నాజీలు సాగించిన నరమేధం హోలోకాస్ట్ తర్వాత యూదులపై జరిగిన అత్యంత దారుణంగా అక్టోబర్ 7 దాడులను అభివర్ణించారు. అమెరికా ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బాధిత కుటుంబాలను ఉద్దేశించి పేర్కొన్నారు. అలాగే మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు, సలహాదారుడు జేర్డ్ కుష్నర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో వీరు కీలకపాత్ర పోషించారు.

# సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

(మొదటి పేజి (తరువాయి)



నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆదేశించారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశర చేశారు.

# అద్భుతంగా మేడారం అభివృద్ధి



ములుగు,అక్టోబర్13
మేడారం అభివృద్ధికి రూ.212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటాం. కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ.101 కోట్లు కేటాయించామన్నారు. ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాతి కట్టడాలకు కావల్సిన గ్రానైట్ పొరుగు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నట్లు చెప్పారు. శాశ్వత ప్రతిపాదకన పనులు చేస్తున్నామని అన్నారు.ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని.. ఈసారి భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇక ఇటీవల తనపై వచ్చిన విమర్శలపై కూడా మంత్రి పొంగులేటి స్పందించారు. నేను ఏంటో అందరికీ తెలుసు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయపడే అవసరం లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మబుద్ధి కావడం లేదు. నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది. సీతక్క, సురేఖ ఇద్దరూ సమ్మక్క-సారక్కలాగ పనిచేస్తున్నారని పొంగులేటి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని అనుకోవటం లేదని అన్నారు.

# జూబ్లీహిల్‌లో కాంగ్రెస్ గుర్తుతో మజ్లిస్ పోటీ

(మొదటి పేజి (తరువాయి)



మాట్లాడారు .అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. భాజపా అక్కడ కాంగ్రెస్ పోటీ చేస్తుందా, లేక మజ్లిస్ పోటీ చేస్తుందా అనేది ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మజ్లిస్ అభ్యర్థి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తున్నాడు. హస్తం గుర్తుతోనే పతంగిని ఎగరేస్తున్నారు. ఇది జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు. ఇకపోతే, జూబ్లీహిల్స్‌ను ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని.. అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదన్నారు. ఇంకా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. అవన్నీ 420 కేసులే అన్నారు. బీజేపీనే గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని ఆయన అన్నారు. నిజమైన ప్రతిపక్షంగా మేమే కాంగ్రెస్‌ను నిలదీస్తాం అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, బిఆర్ఎస్ పార్టీలో గెలిచినవాళ్లు ఆ పార్టీలో ఉంటారో లేదో తెలియదన్నారు. చివరికి వాళ్లు పార్టీ మారక తప్పదని.. పార్లమెంట్ ఎన్నికలలో మరో పార్టీ నుండి బి ఫార్మ్ తీసుకుని పోటీ చేసే పరిస్థితి వస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలుస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఉప ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేస్తోందా?మజ్లిస్ పోటీ చేస్తోందా? అని భాజపా ప్రశ్నించారు. కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ అభ్యర్థి పోటీ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గతంలో మజ్లిస్ నుంచి పోటీ చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మజ్లిస్ అధినేతను ఆయన కలిశారని ఆరోపిం చారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పాలనను జూబ్లీహిల్స్ ప్రజలు చూశారు. ఈ రెండు పార్టీలు నగరాన్ని అధ్వానంగా తయారు చేశాయి. విశ్వనగరం చేస్తామన్న భారత రాష్ట్ర సమితి.. విషాద నగరంగా మార్చింది.

జూబ్లీహిల్స్ ప్రజలు భాజపాను ఆదరించాలి. నియోజకవర్గంలోని మేధావులు, సినీ ప్రముఖులు మా పార్టీకి ఓటు వేస్తారని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

## పోలీస్ శాఖను మూసేయడం మంచిది

అమరావతి,అక్టోబర్13
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖను మూసివేయడం మేలని ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో డీజీపీ, పోలీసు శాఖ నిద్రపోతోందని.. పోలీసు వ్యవస్థ పనిచేసేది ఇలాగేనా అని ప్రశ్నించింది. తిరుపతి పరకామణి కేసు విచారణ సందర్భంగా పోలీసు శాఖ పనితీరుపై హైకోర్టు ఆగ్రహించిందది.

రికార్డులు సీజ్ చేయమని సెప్టెంబర్ 19వ తేదీన ఉత్తర్వులు ఇచ్చినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించింది. సీఐడీలో ఐజీ పోస్టు లేదనే కారణంతో ఆదేశాలు అమలు చేయరా..? అని నిలదీసింది
. నిబద్ధత ఉంటే ఐజీ స్థాయి అధికారిని నియమించి రికార్డులు సీజ్ చేయమని డీజీపీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చేవారని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తులో కీలకమైన రికార్డులను సీజ్ చేయడంలో డీజీపీ విఫలం అయ్యారన్న్గర్ అయింది
ఏపీ హై కోర్టు. ఆధారాలను తారుమారు చేసేందుకు వీలుగా తప్పు చేసిన వారికి పోలీసులు సహకరించారని ఆరోపించింది. పోలీసు శాఖ చర్యలే ఈ కేసులో ఎంత నిజాయితీగా వ్యవహరించాయో చెబుతున్నాయని ఎద్దేవా చేసింది. రికార్డులు సీజ్ చేసి హైకోర్టు ముందు ఉంచాలని సీఐడీ డీజీకి ఆదేశాలు జారీ చేసింది.

ఈ విచారణ అక్టోబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. పరకామణిలో అక్రమాలపై ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఏపీ హైకోర్టు.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

ఏళ్లు గడిచిన సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ తరఫున ప్రధానికి కృతజ్ఞతలు చెప్పినట్లు భేటీ అనంతరం చంద్రబాబు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలావుంటే 16న సిఎం శ్రీశైలం పర్యటన ఖరారు అయ్యింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన పీహెచ్సీ వైద్యులు...



ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 13...
గోకవరం మండలం జి. కొత్తపల్లి పి. హెచ్. సి నందు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు.ఇన్ సర్వీస్ కోటా పెంపునకు పి. హెచ్. సి వైద్యులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా " నల్ల బ్యాడ్జి" లతో విధులకు హాజరయి, విధులు నిర్వహించారు.గోకవరం మండలం కొత్తపల్లి గ్రామం నందు ఆషా డే కార్యక్రము డా.విఘ్నేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ అందరూ పాల్గొని సి. పి. ఆర్ అవేర్నెస్ వీక్ లో తొలిరోజులో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ రాజేశ్వరి, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ.ఎన్. ఎమ్. లు హెల్త్ అసిస్టెంట్ లు, ఆశాలు పాల్గొని నల్ల బ్యాడ్జి లతో సమ్మె లో పాల్గొన్న పి. హెచ్. సి వైద్యులకు సంఘీభావం తెలిపారు...

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దండి

**: మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి అక్టో బర్ 13.ప్రభుత్వ పాఠశాలలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని, నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మా నందరెడ్డి సూచించారు. నియోజ కవర్గ పరిధిలో ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 98 మంది నూతన ఉపాధ్యాయులు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భ ంగా, వారందరికీ ఆయన అభినందనలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వ హయంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# నేడు మాచర్లలో విద్యుత్ వినియోగదారుల అదాలత్



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి అక్టోబర్ 13.
మాచర్ల డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల అదాలత్ మంగళవారం మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య తెలిపారు. ఈ అదాలత్‌లో విజయవాడ సీజీఆర్ఎఫ్ (%జ+=ఖీ%) ప్రతినిధిగా, జిల్లా సెషన్స్ మాజీ జడ్జి విక్టర్ ఇమ్మానియేల్ పాల్గొననున్నారు. మాచర్ల డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వినిపించి పరిష్కరించుకునే మంచి అవకాశం ఇది అని ఆయన పేర్కొన్నారు.
వినియోగదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై తమ ఫిర్యాదులు, సూచనలు సమర్పించాలని ఈఈ సింగయ్య కోరారు.

# దేశభక్తులను తయారు చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం.

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 13...ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గోకవరం లో మండల రెవెన్యూ కార్యాలయం దగ్గరలో ఉన్న ఒక ప్రైవేటు స్థలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ సభ జరిగింది. ఈ సభకు ఆర్ఎస్ఎస్ కోరుకొండ ఖండ కార్యవాహ సూరి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఏపీ గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, ప్రముఖ విద్యావేత్త రాజా పబ్లిక్ స్కూల్ అధినేత పట్నాల సూర్యప్రకాశరావు పాల్గొన్నారు. ఈ సభకు విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ప్రాంత శారీరక ప్రముఖ్ ఓలేటి రవి మాట్లాడుతూ గతంలో భారత ప్రజలలో అనైక్యత స్వాభిమానం లోపం కారణంగా అనేకమంది విదేశీయులు ఈ దేశాన్ని పాలించడం జరిగిందన ్నారు.మొగలులు అతి దుర్మార్గంగా ఈ దేశాన్ని పరిపాలన చేశారని మతం మారకపోతే ప్రాణాలు తీసే వారని, ఈ దేశ ధర్మాల కోసం గురు గోవింద్ సింగ్ కుమారులు చిన్న వయసులోనే ఆత్మ బలిదానం చేశారన్నారు. అటువంటి దేశభక్తి స్వాభిమానము కలిగిన పౌరులను తయారు చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గోకవరం సర్పంచ్ పులపర్తి బుజ్జి, రాజానగరం నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎ.పి.ఆర్ చౌదరి,విశ్వహిందూ పరిషత్తు విభాగ సంఘటన కార్యదర్శి చిక్కం సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తి గోవిందరెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆది విష్ణు,సీనియర్ నాయకులుసత్తి వెంకటరెడ్డి,కోన వెంకట సురేష్, కాకి మణికంఠ, త్తులవెంకన్న బాబు,ఇనకోటి బాపన్న దొర, ముప్పిడి నాగేశ్వరరావు, మామిడి వీర వెంకట సత్యనాం ాయణ, కుసుమంచి నాగేశ్వరరావు, ముక్క శ్రీను, అడపా దొరబాబు, బత్తుల వీరబాబు, ముమ్మిడ ివరపు రామకృష్ణ, బదిరెడ్డి తాతాజీ, అడపా సతీష, పచ్చిపులుసు సాయిరామకృష్ణ, సూర్యపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు తోట సాయిబాబా, ఏగిసాంబశివ, మండిగ వెంకన్న దొర,
ఎండపల్లి శివప్రసాద, కర్రీ సూర్య మణికంఠ, గంటా భాస్కరరావు, తొట్ట మల్లేశ్వం రావు, పంతం సత్తిబాబు, పల్లంశెట్టి గంగరాజు, నవనాసి విష్ణు, చిన్న గణపతి, మార్గాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఏపీ రాష్ట్ర విభాగం కార్యదర్శి గా భవిరిశెట్టి రామారావు నియామకం



ఐ ఎన్ బి టైమ్స్, కారంపూడి ప్రతినిధి, అక్టోబర్ 13 బీప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగ కార్యవర్గం లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణానికి చెందిన శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు ను రాష్ట్ర కార్యదర్శిగా కేటాయించటం జరిగింది. ఆయన ప్రమాణ స్వీకారం ఈనెల 19న మంగళగిరి లోని సి కె కన్వెన్షన్ హాల్ నందు రాష్ట్ర అధ్యక్షులు దేవతీ భగవన్నారాయణ ప్రమాణ స్వీకారం, రాష్ట్ర కార్యవర్గం, కమిటీల చైర్మన్ లు, వివిధ జిల్లాల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం మధ్య అత్యంత వైభవంగా రాష్ట్ర నాయకుల సమక్షంలో జరుగును. రాష్ట్ర కార్యవర్గంలో కార్యదర్శిగా కారంపూడి చెందిన శ్రీ వాసవి సేవా అన్నప్రసాద ఫౌండర్ భవిరిశెట్టి రామారావుకు పదవి కేటాయించినందుకు మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు చందోలు సూర్యప్రకాష్ రావుకు కేటాయించినందుకు రాష్ట్ర ఆర్యవైశ్య సోదరులు, ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవ సంఘం కన్వీనర్. కలంకొంటలర్ రవి, కో-కన్వీనర్లు, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సోదరులు, కారంపూడి మండలం ఆర్యవైశ్య సోదరులు అభినందనలు తెలియజేశారు.

# మాచర్లలో కల్తీ మద్యం పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన.



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి అక్టోబర్ 13.
రాష్ట్రంలో కల్తీ, నకిలీ మద్యం విక్రయం భయానక స్థాయికి చేరుకుందని, ప్రజల ప్రాణాలను తీస్తున్న ఈ మద్యం మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కల్తీ మద్యం వ్యాపారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యకర్తలు "నారా వారి సారా వద్దు %–% ప్రజల ప్రాణాలు తీయొద్దు" అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ ప్రొహిబిషన్ %ః% ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగి, అనంతరం స్థానిక ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ %–% "నకిలీ మద్యం తయారీ, సరఫరాపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కల్తీ మద్యం వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి. నకిలీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పగిడిపల్లి విజయ్ కు ఘన సన్మానం

**మాచర్ల మాల మహానాడు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం**

**జాతీయ పురస్కారం అందుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన మాల మహానాడు పెద్దలు**



ఐ ఎన్ బి టైమ్స్ విజయపురి సౌత్, ప్రతినిధి అక్టోబర్13:
సీనియర్ పాత్రికేయుడు పగిడిపల్లి విజయ్ పాత్రికేయ రంగంలో గత ఎన్నో సంవత్సరాలుగా చేసిన సేవలను గుర్తించి గత నెలలో శ్రీశ్రీ కళావేదిక వారు హైదరాబాద్ బిర్లా మందిర్లో జాతీయ ప్రతిభా పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో మాచర్ల పట్టణం 25వ వార్డులో ఆదివారం రాత్రి మాల మహానాడు నియోజకవర్గ ఉద్యోగస్తులు సంఘం అధ్యక్షుడు చింతమళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో పట్టణ అధ్యక్షుడు, 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డ చంద్రశేఖర్, సంఘ పెద్దలు బొమ్మళ్ల వెంకట్రావు, దార్ల వేణు, చింతమళ్ల అడవి రాముడు, అంజిల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడు తమ సోదరుడు పగిడిపల్లి విజయ్ జాతీయస్థాయిలో పురస్కారం అందుకోవడం తమ జాతికి ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో మాల మహానాడు సంఘీయులు బుట్టి మారుతి, దొడ్డ కృష్ణ, చింతమల్ల శ్రీనివాసరావు, నరేష్, వెంకటేష్, పగిడిపల్లి పున్నారావు, కొమ్ము విజయ్, దాసరి ముక్కంటి, సవరయ్య, రఘు, ప్రసాద్, వేముల ధనలక్ష్మి, మందుల విజయలక్ష్మి, దాసరి శిరీష, దొడ్డ రమణ పలువురు ఉన్నారు.

# ఉప్పలపాడు గ్రామ సర్పంచిగా మొగిలి మంగమ్మ నియామకం



ఐ ఎన్ బి టైమ్స్, వెల్దుర్తి మండల ప్రతినిధి, అక్టోబర్ 13 బీ
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఆ గ్రామానికే చెందిన మొగిలి మంగమ్మ ను సోమవారం గ్రామ సర్పంచ్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైద్యశాల, ఉప్పలపాడు గ్రామ సచివాలయం స్థలదాత తాడి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంగమ్మ ఉప్పలపాడు గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు గ్రామంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి జెడ్పీ పాఠశాలలో నూతన ఉపాధ్యాయుల నియామకం

**కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో నియామకం**

**ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆనందంలో విద్యార్థులతో సెల్ఫీలు**





ఐ ఎన్ బి టైమ్స్,వెల్దుర్తి ప్రతినిధి, అక్టోబర్ 13 బీ ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో భాగంగా నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో స్థానం సంపాదించిన ఇద్దరు ఉపాధ్యాయులు వెల్దుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం తమ ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఆనందంతో, వారు విద్యార్థులతో కలిసి సెల్ఫీ తీసుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు వారికి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా నూతనంగా చేరిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ., విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములవడం గర్వంగా ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తాం అన్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల పరిసరాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# వసతి గృహాల్లో కనీస వసతులు తప్పనిసరి

**...వందశాతం ఉత్తీర్ణతకు యాక్షన్ ప్లాన్ తయారు చేయండి**

**... పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**




ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13: జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు,గురుకులాల్లో భోజనం, త్రాగునీరు,వసతులు,ప్రథమ చికిత్స,పారిశుద్ధ్యం వంటి కనీస వసతుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంరక్షణే ప్రప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లపై తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ హాస్టళ్లు,కేజీబీవీలు,గురుకులాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.డయేరియా,వివిధ రకాల జ్వరాలు నమోదైతే ఎలా స్పందించాలో తెలుపుతూ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు.కాచి వడగట్టిన నీటిని మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరిచి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించాలన్నారు.అన్ని వసతి గృహాల్లో మూడు రోజుల్లోగా త్రాగు నీటి పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలన్నారు.బయటినుంచి ఆహార పదార్థాలను నిషేధించాలన్నారు.వసతి గృహాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలను ఆదేశించారు.వసతి గృహాల్లో పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నిర్బంధ విద్యను అభ్యసించే హాస్టల్ విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లోనూ ఫెయిల్ అవ్వకూడదన్నారు.వంద శాతం పాస్ పర్సెంటేజీ సాధించేందుకు రిసోర్స్ గ్రూపు ఏర్పాటు చేసి అత్యున్నత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయుల మార్గాలు అందరు ఉపాధ్యాయులు ఫాలో అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ,డీఎంహెచ్వో రవి, డీపీఓ నాగేశ్వర్ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం వాసులకు ముగ్గురికి డాక్టరేట్

ఐ ఎన్ బి టైమ్స్,ఇబ్రహీంపట్నం

ఆదిభట్ల చెందిన పల్లె గోపాల్ గౌడ్ కు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్ కు,మరియు సూరమోని సత్యనారాయణ లకు డాక్టరేట్ ను మ్యాజిక్ %ు% ఆర్ట్స్ యూనివర్సిటీ ఢిల్లీ బహూకరించింది, ఈ నేపథ్యంలో పలు సేవా కార్యక్రమాలు, దైనందిక కార్యక్రమాలు చేసిన పల్లె గోపాల్ గౌడ్ కు, గౌరవ డాక్టరేట్ యూనివర్సిటీ అంద జేసింది, అనేక దేవాలయాల్లో ఆలయ అభివృద్ధిలో, ప్రజల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ, ప్రజాసేవి పరమావధిక భావించి, గతంలో ఆదిభట్ల ఉపసర్పంచిగా, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ గా కొనసాగారు, నాటి టిడిపి నుండి ప్రస్తుత బీఆర్ఎస్ లో కూడా రాజకీయ ప్రావీణ్యం సంపాదించారు, అలాగే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చెందిన జెలమోని రవీందర్ ముదిరాజ్, అనేకమంది క్యాన్సర్ రోగులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేయూతను అందించారు, అనేక ప్రజా సమస్యలు,మత్స్య కార్మికుల సమస్యలపై పోరాడారు, కూడా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, కరోనా కష్టకాలంలో కూడా తనదైన శైలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యపరిచారు, అలాగే రాజకీయంలో కూడా గ్రామస్థాయి అధ్యక్షుడి నుండి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగారు, గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నన పొందిన పల్లె గోపాల్ గౌడ్, జెలమోని రవీందర్ ల సేవలను గుర్తించి దేశ రాజధాని ఢిల్లీలో మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ అవార్డును యూనివర్సిటీ బృందం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డాక్టర్ అవార్డు ద్వారా మరింత బాధ్యతను పెంచారని పల్లె గోపాల్ గౌడ్,రవీందర్ తెలిపారు, దీంతో స్థానికంగా పల్లె గోపాల గౌడ్, రవీందర్ ల సన్నిహితులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

అలాగే జర్నలిస్టుగా పనిచేస్తున్న సూరమోని సత్యనారాయణ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ఢిల్లీలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ద్వారా విద్యాలయం బృందం అందజేశారు,పలు సేవ కార్యక్రమాల తో పాటు, ప్రజా సమస్యలపై పోరాటం, జర్నలిస్టు సమస్యలపై కూడా పోరాటం చేశారని గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది, విద్యార్థి దశ నుండి ఏబీవీపీ కళాశాల అధ్యక్షుడిగా,



తర్వాత యువజన సంఘాల సమితి జిల్లా నాయకుడిగా, 2008లో నెహ్రూ యువ కేంద్ర సమక్షంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా ఉత్తమ యువజన సంఘం అధ్యక్షుడిగా అవార్డులను అప్పటి మంత్రి నేటి స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, 2001 లో స్ఫూర్తి యూత్ అసోసియేషన్ స్థాపించి పలు రక్తదాన శిబిరాలు, అలాగే వార్త దినపత్రిక యాజమాన్యంతో కలిసి కంటి వ్యాధులకు సంబంధించిన ఐ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది, స్ఫూర్తి యూత్ సభ్యులతో ప్రతి ఒక్కరు జాతీయభావం కలిగి ఉండాలని వారి సహకారంతో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగింది 2009లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడుతూ జర్నలిస్టుగా 2013 లో సైతం ఢిల్లీలో తెలంగాణ ఉద్యమకారుడుగా జర్నలిస్టుగా పోరాడారు, జర్నలిస్టు సమస్యలపై నిత్యం పోరాడుతూ వారి అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి , వారి ద్వారా సమస్యలు పరిష్కరించారు, 2005లో నుండి 2009 తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లో ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి ఇబ్రహీంపట్నం( ఇప్పటి మహేశ్వరం నియోజకవర్గం) కూడా నియోజవర్గ ఇన్చార్జిగా కొనసాగి, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పాటు కావడంతో తెలంగాణ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(%ు%-143) సంఘం నియోజవర్గ ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు, గతంలో నెహ్రూ యువ కేంద్ర ఇబ్రహీంపట్నం మహేశ్వరం ప్రాంతాలకు వాలంటరీగా పని చేశారు, అలాగే ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇన్చార్జిగా వరంగల్ జిల్లాలో పని చేశారు, అలాగే ప్రజా సమస్యలపై జర్నలిస్ట్ గా పని చేస్తూ టివి5 ద్వారా పలు కథనాలు ప్రసారం చేసి, అధికారుల ద్వారా సమస్య పరిష్కరించడంలో వారధిగా కొనసాగుతున్నారు, నాటి తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాలు, జర్నలిస్టులకు ఇంట్లో స్థలాలు, కరోనా కష్టకాలంలో జర్నలిస్టులకు చేయూతనిస్తూ, తన మిత్రుల ద్వారా,వివిధ రాజకీయ పక్షాల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు పంపిణీ, వైద్య సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించారు, అలాగే దైనందిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తగా పలు దేవాలయాల్లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది,ఈ అవార్డు రావడం పట్ల పలువురు బీసీ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, హర్షం వ్యక్తం చేశారు, శంషాబాద్ విమానాశ్రయంలో, ఇబ్రహీంపట్నం లో స్వాగతం పలికి వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు,

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**ప్రజావాణికి (48 ) ఫిర్యాదులు**

ఐ ఎన్ బి టైమ్స్, ఇబ్రహీంపట్నం

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు.సోవ ువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించార ు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-%15, ఇతర శాఖలు 33, మొత్తం 48 దరఖస్తులు అందాయ ు.అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్ కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ద్యం పై శ్రద్ద పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతిఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వపథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్



వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు

.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో వ్యక్తి అనుమానాస్పద మృతి...

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 13... గోకవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. స్థానికులు మృతదేహాన్ని చూసి గోకవరం పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్న కోరుకొండ గ్రామానికి చెందిన రెడ్డి చర్ల నరసింహారాజు(39)గా గుర్తించినట్లు గోకవరం పోలీసులు తెలిపారు. ఆయన గోకవరంలో నివాసం ఉంటూ పరిసర ప్రాంతాలలో హెూమ్ నీడ్స్ వ్యాపారం చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. భౌతిక కాయాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించామని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గోకవరం ఎస్.ఐ పవన్ కుమార్ తెలిపారు...



# మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

## సిఎం రేవంత్, జర్నలిస్ట్ సంఘాల సంతాపం




హైదరాబాద్,అక్టోబర్13: రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి (83) కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. 1982లో కాంగ్రెస్ తరపున ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగానూ లక్ష్మారెడ్డి పనిచేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీసీసీ ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ ఛైర్మన్‌తో పాటు పలు కీలక బాధ్యతలను లక్ష్మారెడ్డి నిర్వర్తించారు. 1999, 2014లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు.జర్నలిజం పట్ల మక్కువతో లక్ష్మారెడ్డి 1980లో స్థానిక వార్తా సంస్థ ఎన్ఎస్ఎస్ మొదలుపెట్టారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా పనిచేసిన కొండా వెంకట రంగారెడ్డి మనవడు లక్ష్మారెడ్డి కావడం గమనార్హం. ఆయన మరణ వార్త తెలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రాజకీయ నేతలు సంతాపం ప్రకటించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మా రెడ్డి మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

ఎన్ఎస్ఎస్ వార్తా ఏజెన్సీ స్థాపకుడిగా, ఎమ్మెల్యేగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రెసిడెంట్ గా ఆయన సేవలంది ంచారని కొనియాడారు. లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు సీఎం సానుభూతి తెలియజేశారు.లక్ష్మారెడ్డి మృతిపట్ల ప్రెస్ అకడామ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అమర్, ఆర్ఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఎడిటర్ రఘు అవ్వారు, జర్నలిస్ట్ సంఘాల నేతలు నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ తదితరులు సంతాపం ప్రకటించారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

## కొత్త విద్యుత్ విధానంపై బివి రాఘవులు



హైదరాబాద్,అక్టోబర్13 విద్యుత్ పంపిణీ సంస్థల ప్రమేయం లేకుండా కేంద్రం చట్టం చేయబోతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు చెప్పారు. బొగ్గు గనులను కార్పొరేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు, విద్యుత్ ఉత్పత్తి సంస్థల లాభాల కోసం కేంద్రం ఇలా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపానను కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న చేసిందని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. గతం కంటే దుర్మార్గమైన అంశాలు ఇందులో ఉన్నాయని ఆరోపించారు.

వినియోగదారుల, కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ఈ విధానం ద్వారా అదానీ కంపెనీలకు అధిక లాభం కలగనుందని బీవీ రాఘవులు ఆరోపించారు. విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దీని ద్వారా రైతాంగానికి, ఉచిత గృహ విద్యుత్ పొందుతున్న వారందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయడం.

. అదానీ కంపెనీలకు మేలు చేసేందుకు చేసిందే అని విమర్శించారు. జూలై 25న సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారని గుర్తుచేశారు. మూడవ విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు.

# ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

## కుటుంబానికి అండగా ఉంటామని హామీ



న్యూఢిల్లీ,అక్టోబర్13: చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి ఫోన్‌లో మాట్లాడించారు. సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భంఁడి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# అంచం తీసుకుంటే చూస్తూ ఊరుకోం

- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డిజిపి హెచ్చరిక




న్యూఢిల్లీ,అక్టోబర్13 పోలీసులు లంచగొండులుగా మారినా, సివిల్ తగాదాల్లో తలదూర్చిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరిచారు. పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్ మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పు కొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి. కేసుల విషయంలో బేసిక్ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీని వాడాలని సూచించారు.పేద ప్రజలు ఆపదలో ఉంటే పోలీసులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆపదలో ఆదుకున్న వాళ్లని పేదలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# టిడిపిలో చేరిన ఎమ్మిగనూరు వైసిపి మండల నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి



కర్నూలు,అక్టోబర్13 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. గోనెగొండ్ల మండలం వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికార కూటమి పథకాల కు ఆకర్షితులై తన అనుచరులతో కలిసి టీడీపీ పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు 200 మంది కార్యకర్తలు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. రమణి కుమారితో పాటు మిగిలిన వారందరికీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.సాధారణ ఎన్నికల్లో కేవలం 11 సీట్లతో ఘోర పరాజయం పాలైన వైసీపీకి.. ఆ తరువాత నేతల రాజీనామాలతో జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పరిస్థితి. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు వైసీపీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్ బై చెప్పేయడంతో పార్టీ భవిష్యత్ ఏంటనే ప్రశ్నలు మొదలువుతున్నాయి.

జగన్‌కు అత్యంత దగ్గరి బంధువైన బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, ఎంపీలు బీద మస్తాన్ రావు, ఆర్. కృష్ణయ్య వీరంతా వైసీపీకి రాజీనామా చేసి వివిధ పార్టీల్లో చేరిపోయారు. అంతేకాకుండా వైఎస్ కుటుంబంతో అత్యంత నమ్మకస్తుడుగా ఉన్న విజయసాయి రెడ్డి కూడా వైసీపీకి రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే అని చెప్పుకోవాలి.

# ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో చిరుత సంచారం

తిరుపతి,అక్టోబర్13 నగరంలో ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. రాత్రి హాస్టల్ వద్ద విద్యార్థులకు చిరుత కన్పించడంతో సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. చిరుతను చూసిన విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అధికారులు యూనివర్సిటీకి చేరుకుని చిరుత ఆనవాలను గుర్తించారు. తాజాగా ఇటీవల ఎస్వీయూ ఏడీ బిల్డింగ్ వెనుక అటవీ శాఖ అధికారులు చిరుతను బంధించిన విషయం తెలిసిందే.

ఈ ఘటన తర్వాత మళ్లీ యూనివర్సిటీల్లో చిరుత సంచారంపై ఒక్కసారిగా ఆందోళన చెలరేగింది. ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో వర్సిటీల పరిసరాల్లో చిరుతలు తిరుగుతున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాటిని బంధించేందుకు 5 బోన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ తెలిపారు. చిరుత సంచారం నేపథ్యంలో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో మొదలైన నామినేషన్ల సందడి

## తొలిరోజు పదిమంది నామినేషన్లు దాఖలు




హైదరాబాద్,అక్టోబర్13 జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక సందడి మొదలైంది. సోమవారం నామినేషన్లకు తొలిరోజు కావడంతో ఔత్సాహిక అభ్యర్థులు నామినేషన్లు వేశారు. తొలిరోజు నామినేషన్ల పక్రియ పూర్తయ్యింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మొదటి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ వేసిన వారిలో ఇద్దరు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు ఉండగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ వేశారు. తెలంగాణా పునర్నిర్మాణ సమితి తరపున పూస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయగా.. నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. షెడ్యూల్ ప్రకారం టర్నింగ్ అధికారి సోమవారం నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. షేక్ పేట్ ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ల స్వీకరణ పక్రియ కూడా ప్రారంభం అయ్యింది. అక్టోబర్ 21వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 22వ తేదీన దాఖలైన నామినేషన్ పరిశీలన ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయిన రోజు సోమవారం ఫస్ట్ నామినేషన్ దాఖలు అయ్యింది.

సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి రెండు సెట్ల నామినేషన్ పత్రాల దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు సిలివేరు శ్రీకాంత్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్. బీఆర్ఎస్ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఎవరు అనేది ఇంకా ఫైనల్ కాలేదు. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గోపీనాథ్ భార్య సునీత బరిలోకి దిగుతున్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు కుటీర పరిశ్రమల్లా మారాయి

## మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య"

ఐ ఎన్ బి టైమ్స్ : నాయుడుపేట ప్రతినిధి, అక్టోబర్ 1 రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలను కూటమి నేతలు కొనసాగిస్తూ, కల్తీ మద్యంతో నిరుపేదల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. సోమవారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సూచనల మేరకు నాయుడుపేటలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట " నకిలీ మద్యం పై వైయస్సార్సీపి పోరుబాట " అను నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న మద్యం విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యం పై తక్షణమే సిబిఐ దర్యాప్తు జరిగేలా చూడాలని, కల్తీ మద్యంతో రాష్ట్రంలో చనిపోతున్న వారి కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న బెల్టు షాపులకు చెక్ పెట్టాలని, పర్మిట్ రూములను రద్దు చేసేదాకా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. డిమాండ్లతో కూడిన మెమోరాండంను ఎక్సైజ్ సి ఐ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, సులూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, జిల్లా నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, దొరవారి సత్రం




పార్టీ అధ్యక్షులు రాహుల్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు రత్నశ్రీ, పల్లెటూరు జడ్పీటిసి ప్రిస్కిల్లా, పార్టీ అనుబంధ నాయకులు,పలు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన జాన్ క్యాంప్‌బెల్

వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ టీమిండియాపై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి జట్టుకు భారీ ఊరటనిచ్చాడు. 173 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీని పూర్తి చేసిన క్యాంప్‌బెల్.. ఆ మైలురాయిని సిక్సర్ కొట్టి అందుకోవడం విశేషం. ఈ సెంచరీ వెస్టిండీస్‌కు చాలా కీలకం. ఎందుకంటే, తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ అయిన విండీస్.. ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఈ సెంచరీ బాగా ఉపయోగపడింది.జాన్ క్యాంప్‌బెల్‌కు తన టెస్ట్ కెరీర్‌లో తొలి సెంచరీ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇందుకోసం అతను ఏకంగా 6 సంవత్సరాలు, 25 టెస్ట్ మ్యాచ్‌లు, 50 ఇన్నింగ్స్‌ల పాటు ఎదురుచూశాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అతను మూడు సార్లు హాఫ్ సెంచరీలు సాధించినా, వాటిని సెంచరీగా మలచలేకపోయాడు. కానీ, భారత గడ్డపై రెండోసారి ఆడుతూ ఈ అరుదైన ఘనతను సాధించాడు. అంతకుముందు 2019లో లక్నోలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఆడిన టెస్ట్‌లో అతని అత్యధిక స్కోరు 55 పరుగులు. ఢిల్లీ టెస్ట్ సెంచరీ కంటే ముందు అతని బెస్ట్ టెస్ట్ స్కోరు 68 పరుగులు మాత్రమే.జాన్ క్యాంప్‌బెల్ ఢిల్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మాత్రమే కాదు, తన సహచర బ్యాటర్ షే హోప్?తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు ఏకంగా 295 బంతుల్లో 177 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ కీలకమైన, భారీ భాగస్వామ్యం కారణంగానే ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం అంచున ఉన్న వెస్టిండీస్ జట్టు ఆ ప్రమాదం నుంచి సులభంగా బయటపడగలిగింది. వారి ప్రదర్శన వెస్టిండీస్‌ను పోటీలో నిలబెట్టింది.జాన్ క్యాంప్‌బెల్ 199 బంతుల్లో 115 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అతను ఔట్ కావడంతో, వెస్టిండీస్ మూడో వికెట్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో ఇది క్యాంప్‌బెల్‌కు మొదటి సెంచరీ అయినప్పటికీ, అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇది రెండో సెంచరీ. అంతకుముందు వన్డే ఫార్మాట్‌లో అతను స్కాట్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 10 పరుగులకే వెనుదిరిగిన క్యాంప్‌బెల్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి జట్టుకు కీలకమైన ఆధిక్యాన్ని అందించడంలో సహాయపడ్డాడు.

# గెలుపు ముంగిట టీమిండియా!




- సరికొత్త హిస్టరీ లిఖించనున్న గిల్ సేన
- విజయానికి మరో 58 పరుగుల దూరం
- వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 ఆలౌట్
- వికెట్ల వేటలో చెమటోడ్చిన భారత బౌలర్లు..

వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 121 పరుగుల లక్ష్యచేధన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 బ్యాటింగ్)తో పాటు సాయి సుదర్శన్(30 బ్యాటింగ్) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు 173/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. జాన్ కాంప్‌బెల్(199 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 115), షైహోప్(214 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 103) సెంచరీలతో చెలరేగగా.. జస్టిన్ గ్రీవ్స్(85 బంతుల్లో 3 ఫోర్లతో 50 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.జైడెన్స్ సీల్స్(32)తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ ఆఖరి వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(3/44), కుల్దీప్ యాదవ్(3/104) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 518/5 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా.. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసేందుకు భారత బౌలర్లు చెమటోడ్చారు. ముఖ్యంగా జాన్ కాంప్‌బెల్, షైహోప్ జోడీని విడదీసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లు బౌలింగ్ చేసిన భారత బౌలర్లు తీవ్రంగా అలసి పోయారు. పిచ్ కూడా పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం విండీస్‌కు కలిసొచ్చింది. కాంప్‌బెల్ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం కాంప్‌బెల్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించడంతో వెస్టిండీస్ 252/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో షైహోప్ 204 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని మహమ్మద్ సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో విండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రోస్టన్ చేజ్(40), టెవిన్ ఇమ్లాచ్(12), ఖారీ పీరె(0)లను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోమెల్ వారికన్(3), అండర్సన్ ఫిలిప్(2)లను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో జైడెన్ సీల్స్‌తో కలిసి జస్టిన్ గ్రీవ్స్ పోరాడాడు. దాంతో విండీస్ 361/9 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ సాధికారికంగా ఆడింది.




## దిగ్గజాలను వెనక్కునెట్టిన మంధానా

వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా టీమిండియా బ్యాటర్‌గా స్మృతి మంధానా నిలిచింది. 2025 మహిళల ప్రపంచ కప్ 13వ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా అర్ధ శతకం (80 పరుగులు) చేసింది. ప్రతికా రావల్‌తో కలిసి 155 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధానా వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా పరుగులు చేసిన విషయంలో విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్‌ను కూడా అధిగమించింది. భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 330 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు 49 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ కు వరుసగా రెండో ఓటమి ఓదురైంది.విరాట్ కోహ్లీ , వివియన్ రిచర్డ్స్ వన్డే క్రికెట్‌లో 5,000 పరుగులు చేయడానికి 114 ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే స్మృతి మంధానా వన్డే కెరీర్‌లో 112వ ఇన్నింగ్స్‌లో 5 వేల పరుగులు పూర్తి చేసింది. మంధానా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగులు పూర్తి చేసింది. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ స్టెఫానీ టేలర్ పేరిట ఉంది, ఆమె 129 ఇన్నింగ్స్‌లలో ఐదు వేల పరుగుల మార్క్ చేరుకుంది. పురుషులు, మహిళల క్రికెట్ రికార్డులను పరిశీలిస్తే, స్మృతి మంధానా అత్యంత వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో మూడో స్థానంలో నిలిచింది. ఈ విషయంలో బాబర్ ఆజం (97 ఇన్నింగ్స్‌లు), హషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్‌లు) మాత్రమే మంధాన కంటే ముందున్నారు. మంధానా 112 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో 3వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగ్గజాలైన వివ్ రిచర్డ్స్, విరాట్ కోహ్లీలు (114 ఇన్నింగ్స్)లను అధిగమించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 1,000 %ాణ×% పరుగులు చేసిన ప్రపంచంలోని మొదటి మహిళా క్రికెటర్ స్మృతి మంధానా. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో మంధాన ఈ ఘనత సాధించింది. ఈ విషయంలో ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ రెండో స్థానంలో నిలిచింది.

# సెమీఫైనల్ చేరాలంటే మూడు గెలవాల్సిందే!




మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియాకు తొలి పరాజయం ఎదురైంది. వైజాగ్ వేదికగా గురువారం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 3 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. దాంతో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన హర్మన్‌సేనకు ఊహించని షాక్ తగిలింది. టాపార్డర్ వైఫల్యం.. పేలవ డేత్ బౌలింగ్ టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ ఓటమితో టీమిండియా పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానానికి పడిపోయింది. అయితే టీమిండియా తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో పటిష్టమైన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో తలపడనుంది. టోర్నీ ఫార్మాట్ ప్రకారం పాయింట్స్ టేబుల్‌లో టాప్-4లో ఉన్న జట్లే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ క్రమంలో టీమిండియా సెమీఫైనల్ చేరాలంటే తమ తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో మూడు గెలవాలి. రెండు మ్యాచ్‌లు ఓడినా.. సెమీఫైనల్ సమీకరణాలు సంక్లిష్టంగా మారుతాయి. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది.ఆఖరి నాలుగు మ్యాచ్‌ల్లో మూడు ఓడితే మాత్రం సెమీస్ ఆశలు గల్లంతవుతాయి. మరో అవకాశం లేకుండా టీమిండియా ఇంటిబాట పడుతుంది. ఈ క్రమంలోనే కనీసం మూడు మ్యాచ్‌లు గెలవాలి. అయితే బంగ్లాదేశ్ మినహా మూడు జట్లు టీమిండియాకు కఠినమైనవే. ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే టీమిండియా ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. అలా కాకుండా ఈ మ్యాచ్‌లో ఓడితే మాత్రం టీమిండియా మరింత నైరాశ్యంలోకి వెళ్తుంది. ఏ ఒక్కరి ప్రదర్శనపైన ఆధారపడకుండా సమష్టిగా రాణిస్తేనే టీమిండియాకు సెమీస్ బెర్త్ దక్కుతుంది. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, ప్రతికా రావల్, జెమీమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చెలరేగాల్సి ఉంది. లోయరార్డర్‌లో రిచా ఘోష్ సూపర్ ఫామ్‌లో ఉండటం, రిచా ఘోష్, స్నేహ్ రాణా రాణిస్తుండటం టీమిండియాకు కలిసొచ్చే అంశం. గత మూడు మ్యాచ్‌ల్లో లోయరార్డర్ రాణించడంతోనే టీమిండియా పోరాడే లక్ష్యాన్ని అందుకుంది. టాపార్డర్ కూడా చెలరేగితే భారీ స్కోర్లు నమోదవుతాయి.




# బంగారం ధరల్లో తగ్గుదల..

## నేటి రేట్స్ ఎలా ఉన్నాయంటే..




పండుగ సీజన్‌లో బంగారం కొనుగోలు చేయాలని భారతీయులు కోరుకుంటారు. మరికొందరు బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకుంటారు. ఇలాంటి వారు పసిడి, వెండి ధరల్లో హెచ్చుతగ్గులను నిశితంగా గమనిస్తుండాలి. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఆల్‌టైం గరిష్ఠ స్థితిలో కొనసాగుతున్నాయి. అయితే, నిన్నటితో పోలిస్తే నేడు ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్‌బంగారం ధర రూ.1,25,070గా ఉంది. 22 ర్యాకెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గి రూ.1,14,640కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 93,800గా ఉంది. వెండి ధరలో కూడా స్వల్పంగా తగ్గుదల కనిపించింది. కిలో వెండి ధర ప్రస్తుతం రూ. 1,79,900గా ఉంది. అమెరికా–చైనా వాణిజ్య ప్రతిష్ఠంభన, సుంకాలు, పండుగ సీజన్‌లో డిమాండ్ వెరసి ధరలు మరింత పెరిగే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు.

వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ధరలు

చెన్నై: ?1,25,450బీ ?1,14,990బీ ?94,990
ముంబై: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
ఢిల్లీ: ?1,25,220బీ ?1,14,790బీ ?93,950
కోల్‌కతా: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
బెంగళూరు: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
హైదరాబాద్: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
కేరళ: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
పూణె: ?1,25,070బీ ?1,14,640బీ ?93,800
వడోదరా: ?1,25,120బీ ?1,14,690బీ ?93,850
అహ్మదాబాద్: ?1,25,120బీ ?1,14,690బీ ?93,850



## అమెరికా-చైనా ట్రేడ్ వార్..

**ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న గాజా యుద్ధం ముగియడం అంతర్జాతీయ మార్కెట్లలో జోష్ నింపినప్పటికీ, చైనా–అమెరికా ట్రేడ్ వార్ ఆందోళన కలిగించింది. చైనాపై డొనాల్డ్ ట్రంప్ వంద శాతం సుంకాలు విధించడంతో అమెరికా మార్కెట్లు శుక్రవారం భారీగా నష్టపోయాయి. ఆ ప్రభావం ఈ రోజు దేశీయ సూచీలపై పడింది. పలు రంగాలు నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలతో రోజును ముగించాయి గత శుక్రవారం ముగింపు (82, 500)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 450 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్త కోలుకుంది.**

**మధ్యాహ్నం వరకు భారీ నష్టాల్లోనే కదలాడినప్పటికీ చివర్లో కోలుకుంది. మధ్యాహ్నం తర్వాత మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గచూపడంతో నష్టాలు తగ్గాయి. చివరకు సెన్సెక్స్ 173 పాయింట్ల నష్టంతో 82, 327 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 58 పాయింట్ల నష్టంతో 25, 227 వద్ద స్థిరపడింది**

SBI

## ఐదేళ్లలో 30 శాతం మహిళా ఉద్యోగులు

న్యూఢిల్లీ: రాబోయే ఐదేళ్లలో మహిళా ఉద్యోగుల సంఖ్యను 30 శాతానికి పెంచుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా లింగ వైవిధ్యాన్ని పెంచే వ్యూహాన్ని రూపొందించింది. తమ బ్యాంకులో ఫ్రంట్‌లైన్ సిబ్బందిని చూసినట్టయితే వారిలో మహిళలు 33% ఉన్నారని, మొత్తం సిబ్బందిని చూస్తే మాత్రం 27% మాత్రమే ఉన్నారని, లింగ వైవిధ్యాన్ని మరింత మెరుగుపరచాలనుకుంటున్నామని ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్‌ఆర్), చీఫ్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ కిశోర్ కుమార్ పోలుదాసు చెప్పారు. పురుష, మహిళా ఉద్యోగుల శాతం లో ఈ వ్యత్యాసాన్ని తొలగించి మధ్యకాలికంగా 30% మహిళా సిబ్బంది లక్ష్యం చేరాలన్నది తమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఎస్‌బీఐలో ప్రస్తుతం 2.4 లక్షల మంది ఉద్యోగులున్నారు. బ్యాంకింగ్ రంగంలోనే కాకుండా దేశంలోని ఏ ఇతర సంస్థలో అయినా గరిష్ఠ ఉద్యోగుల సంఖ్య ఇదే.

## 40 ఏళ్లకు పైబడిన వారు కచ్చితంగా తీసుకోవాల్సిన ఆహారాలు ఇవి.. ఎందుకంటే..?



సాధారణంగా వయస్సు మీద పడే కొద్దీ ఎవరిలో అయినా అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. శరీర మెటబాలిజం తగ్గిపోతుంది. శరీరం క్యాలరీలను ఖర్చు చేయలేదు. దీంతో బరువు పెరుగుతారు. అలాగే హైబీపీ, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, డయాబెటిస్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. 40 ఏళ్లకు పైబడిన వారిలో నెమ్మదిగా ఈ వ్యాధుల ప్రభావం కనిపిస్తుంది. అయితే ఆహారం విషయంలో పలు మార్పులు చేసుకుంటే ఈ వ్యాధులు రాకుండా వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. వీటి వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చేపలు, కోడిగుడ్లు..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గేలా చేస్తాయి. రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు చేపలను తరచూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే కోడిగుడ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వయస్సు మీద పడే కొద్దీ శరీరంలో క్యాల్షియం మోతాదు తగ్గిపోతుంది. దీంతో ఎముకలు బలహీనంగా మారుతాయి. అలాగే కండరాలు కూడా బలహీనంగా మారుతాయి. కానీ కోడిగుడ్లను తింటే క్యాల్షియం, ప్రోటీన్లను పొందవచ్చు. దీంతో ఎముకలు, కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో కూడా చురుగ్గా ఉంటారు. బలహీనంగా లేకుండా యాక్టివ్‌గా ఉండవచ్చు.

అవకాడోలు, బెర్రీలు..

అవకాడోల్లో మన శరీరానికి మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్, బీపీ తగ్గేలా చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అవకాడోలను తింటే బరువు తగ్గుతారు. 40 ఏళ్లకు పైబడిన వారు అవకాడోలను తింటే ఎంతో మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, క్రాన్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి.

## కాళ్లు లేదా పాదాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసినప్పుడు, వాకింగ్, రన్నింగ్ ఎక్కువ సేపు చేసినా, లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకకు అప్పుడప్పుడు కాళ్ల నొప్పులు వస్తుంటాయి. సాధారణంగా ఒక రోజు విశ్రాంతి తీసుకుంటే ఈ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొందరికి కాళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. పైగా పోషకాహార లోపం, అసౌకర్యవంతమైన పాదరక్షలను ధరించడం, ఆర్థరైటిస్, అధికంగా బరువు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారికి కాళ్ల నొప్పులు వస్తే ఇంకా ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. అయితే ఈ నొప్పులు తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

ఎప్సం సాల్ట్, నీలగిరి తైలం..

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కాస్త ఎప్సం సాల్ట్‌ను వేసి కలిపి ఆ బకెట్‌లో కాళ్లను ముంచి ఉంచాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచితే నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే వేడి నీటిలో టవల్‌ను ముంచి దాంతో కాపడం పెడుతున్నా కూడా నొప్పులు తగ్గిపోతాయి. కాళ్లు లేదా పాదాల నొప్పులను తగ్గించేందుకు నీలగిరి తైలం బాగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఒక బకెట్ లో వేడి నీటిని పోసి అందులో కొద్దిగా నీలగిరి తైలం వేయాలి. అనంతరం అందులో కాళ్ళను ఉంచాలి. మోకాళ్ళ వరకు కాళ్ళను బకెట్ లో ముంచి ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్ళను అలా ఉంచితే కాళ్ళ నొప్పులు తగ్గుతయి. తర్వాత కాళ్ళను బయటికి తీసి సాధారణ నీటితో కడుక్కోవాలి. దీంతో కాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

పుదీనా టీ, మెంతుల నీళ్లు..

నీలగిరి తైలంకు బదులుగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా ఉయోగించవచ్చు. దీంతో కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇక నొప్పి ఉన్న ప్రదేశంపై మంచు ముక్కలు ఉండే ఐస్ ప్యాక్‌తోనూ కాపడం పెట్టినట్లు పెట్టాలి. కొద్ది నిమిషాల పాటు మర్దనా చేసినట్లు ఐస్ ప్యాక్‌ను రాయాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. వాపులు తగ్గుతాయి. కాళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. అలాగే రెండు గ్లాసుల నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్



స్పూన్ మెంతులను రాత్రిపూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే ఆ నీటిని తాగాలి. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

విటమిన్ డి ఆహారాలు..

విటమిన్ డి లోపం ఉన్నవారిలోనూ కాళ్లు లేదా కండరాలు నొప్పులకు గురవుతుంటాయి. కనుక విటమిన్ డి ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. విటమిన్ డి మనకు ఎక్కువగా చేపలు, మాంసం, కోడిగుడ్డు పచ్చ సొన, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, సోయా మిల్క్, ఓట్ మీల్ వంటి ఆహారాలలో లభిస్తుంది. అలాగే నిత్యం ఉదయాన్నే కొంత సేపు సూర్యరశ్మిలో నిలబడాలి. దీంతో కూడా మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తింటుంటే కాళ్లు, పాదాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

## ఆలుగడ్డలను తింటే అసలు మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక శాతం మంది తింటున్న కూరగాయల్లో ఆలుగడ్డలు కూడా ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల వెరైటీలకు చెందిన ఆలుగడ్డలు అందుబాటులో ఉన్నాయి. ఆలుగడ్డలను మన దేశంలోనూ చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. వేపుడు, కూర, పులుసు ఇలా రకరకాలుగా ఆలుగడ్డలను వండి తింటారు. ఆలుగడ్డలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఆలుగడ్డల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. దీని వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గుండె పనితీరు మెరుగు పడుతుంది.

రోగ నిరోధక వ్యవస్థకు..

ఆలుగడ్డల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి సైతం పెరుగుతుంది. దీంతో చర్మం, కీళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. ఆలుగడ్డలను స్టార్చ్ వెజిటబుల్‌గా పిలుస్తారు. అంటే వీటిల్లో

### వీటిని ఎవరు తినకూడదు..?



సంక్లిష్టమైన పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి నిరంతరం శక్తిని అందించడంలో సహాయం చేస్తాయి. అందువల్ల నీరసం, అలసట ఉన్నవారు, శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసిన వారు ఆలుగడ్డలను తింటే త్వరగా శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు.

# ఒక్క ముద్దు సనన్నివేశం లేదు

తెలుసుకదా ట్రైలర్ విడుదలలో సిద్దూ


సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా రూపొందిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో టీమ్ పంచుకున్న విశేషాలివి. సిద్ధూతో రొమాంటిక్ సినిమా తీయాలనే ఆలోచన ఎలా వచ్చిందన్న ప్రశ్నకు ఈ కాన్సెప్ట్‌కు సిద్ధూ అయితేనే న్యాయం చేయగలరని అనిపించింది. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాం అని దర్శకురాలు నీరజ కోన అన్నారు. మొదట చూపిన ప్రచార చిత్రాలకు ఇప్పుడు రిలీజ్ చేసిన వాటికి సంబంధం లేనట్లు ఉంది? కావాలనే అలాంటి పోస్టర్స్ రిలీజ్ చేశారా? అని అడగ్గా కావాలని చేసింది కాదు. సినిమా ప్రారంభించినప్పటి నుంచి ప్రచార చిత్రాలు విడుదల చేస్తూ వచ్చాం అని సిద్ధూ అన్నారు. షూటింగ్ చేసే క్రమంలో కొన్ని మార్పులు చేశాం. అందుకే అలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ట్రైలర్‌తో కథను చెప్పాలని అనుకున్నాం. దీపావళికి పోటీ చాలా ఉంది. ఆ సమయంలోనే విడుదల చేయడం రిస్క్ అనిపించడం లేదా? అంటే.. రిస్క్ ఉన్నచోటే విజయం ఉంటుంది. నా గత చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఒక సినిమా నన్ను కింద పడేస్తే.. మరొకటి టాప్‌లో చేర్చుతుందని నమ్ముతాను. ఈ సినిమాలో పాత్ర 'టిల్లు' పాత్రను పోలి ఉందా? అని అంటే...దానికి, దీనికి సంబంధం ఉండదు.

ఇందులో దానికి మించిన వినోదం ఉంటుందన్నారు. ఎప్పుడూ ఇద్దరు హీరోయిన్లతో మూవీ చేస్తున్నారని ఎందుకని అడిగితే...నేను ఇప్పటివరకూ ఇద్దరు హీరోయిన్లతో చేసింది ఒకే సినిమా 'కృష్ణా అండ్ హిజ్ లేడీ'. దానిలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు. 'టిల్లు స్క్వేర్'లో అతిథి పాత్రలో మరో హీరోయిన్ ఉన్నారంతే. లవ్ స్టోరీ కాబట్టి దానికి తగినట్లే తెరకెక్కించారు. ఇందులో ముద్దు సన్నివేశాలు లేవు. ఒక్క ముద్దు సీన్ కూడా ఉండకూడదు అని కథ చెప్పినప్పుడే నీరజకు కండీషన్ పెట్టా. ఇది ఫ్యామిలీ మూవీ.



# డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఇంట్లో దీపావళి వేడుకలు

## సినీ ప్రముఖులతో పాటు నీతా అంబానీ హాజరు



భారతీయులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో దీపావళి ఒకటి. ప్రస్తుతం ఈ పండగకి వారం రోజులే సమయం ఉండటంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ప్రజలు తమ ఇళ్లను అందంగా అలంకరించుకోవడం ప్రారంభించేశారు. వెలుగుల పండగను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో జరుపుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపావళి సందడి వారం ముందే వచ్చేసింది. తారలు పార్టీలంటూ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎంజాయ్ చేస్తున్నారు.

తాజాగా ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు దివాళి పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. కరీనా కపూర్ , హేమ మాలినీ, జెనీలియా, కరణ్ జోహార్, రేఖ, ప్రీతి జింటా, అనన్య పాండే, కృతి సనన్, కాజోల్, అదితిరావ్ హైదరి, వాణీ కపూర్, సొనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్, మలైకా అరోరా, సారా అలీఖాన్, ఖుషీ కపూర్, సుహానా ఖాన్ తదితరులు పార్టీకి హాజరయ్యారు. భారత్‌లోనే అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ కుటుంబం కూడా ఈ పార్టీలో మెరిసింది. నీతా అంబానీ, రాధిక మర్చంట్ దివాళీ పార్టీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక దుస్తుల్లో అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# ఆనంద్ దేవరకొండ..తక్షకుడు


ఆనంద్ దేవరకొండ..తక్షకుడు బేబి సినిమాతో సూపర్ హిట్టు కొట్టాడు ఆనంద్‌దేవరకొండ. ఆ తర్వాత వినోద్ అనంతోజ్ డైరెక్షన్‌లో నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. వినోద్ అనంతోజ్, ఆనంద్ దేవరకొండ కాంబోలో మరో సినిమా రాబోతుంది. ఈ ఇద్దరూ ఈ సారి విభిన్న కథాంశంతో వస్తున్నట్టు తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ చెబుతోంది. ఆనంద్ దేవరకొండ నటిస్తున్న నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సీరిస్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ నక్సలైట్‌గా కనిపించబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. వేటగాడి చరిత్రలో జింకలు దోషులు.. అనే క్యాప్షన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో లాపతా లేడీస్ ఫేం నటాన్ని గోయెల్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రీమియర్ డేట్‌తోపాటు ఇతర వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనుంది ఆనంద్ దేవరకొండ టీం. తిరుగుబాటు ప్రతీకార డ్రామా నేపథ్యంలో వచ్చే ఈ చిత్రంపై ఫస్ట్ లుక్‌తో అంచనాలు పెరిగిపోతున్నాయి. థియేటర్‌తో పాటు ఓటీటీలో విడుదలైన సినిమాలు కూడా ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే. ఓటీటీ ట్రెండ్‌ను ఫాలో అవుతూ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇలా





యాక్షన్ ఫిల్మ్‌తో ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'తక్షకుడు'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది. వినోద్ దర్శకత్వంలో ఇది రూపొందుతోందిద 'వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు..' అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

# జై హనుమాన్‌పై రిషబ్ వ్యాఖ్యలు

## సినిమా ఆలస్యం కానుందన్న సంకేతాలు



'కాంతార చాప్టర్ 1'తో మళ్లీ ఒక్కసారి బాక్సాఫీస్‌ను శాసించిన కన్నడ స్టార్ రిషబ్ శెట్టి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'జై హనుమాన్' గురించి చేసిన కామెంట్స్‌తో హాట్ టాపిక్ అయ్యాడు. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ ప్రాజెక్ట్ కోసం అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రిషబ్ చేసిన తాజా వ్యాఖ్యలతో ఫ్యాన్స్ కాస్త నిరాశలో ఉన్నారు. 'కాంతార చాప్టర్ 1' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రిషబ్ శెట్టి, తన తదుపరి ప్రాజెక్టుల గురించి స్పందించారు. 'చాప్టర్ 1 తర్వాత నేను చేస్తున్న సినిమా 'జై హనుమాన్'. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తారు. ఈ సినిమా 2026 జనవరిలో సెట్స్‌పైకి వెళ్తుంది. ఆ తర్వాత నా డైరెక్షన్‌లో మరో సినిమా ఉంటుంది, అది రెండేళ్లలో వస్తుంది' అని ఆయన వెల్లడించారు. ఈ కామెంట్స్ విన్న తర్వాత అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఇప్పటికీ షూటింగ్ ప్రారంభం కాలేదా? 2026 జనవరి అంటే సినిమా రిలీజ్‌కు ఇంకెన్నాళ్లు? అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో 'జై హనుమాన్' సినిమా నుంచి రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయినప్పుడు షూటింగ్ స్టార్ట్ అయిందన్న భావన అభిమానుల్లో ఏర్పడింది. కానీ ఆ ఫొటో కేవలం ఫోటోషూట్ మాత్రమే నని, అసలు షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే క్లారిటీ ఇప్పుడే వచ్చింది.

2026 జనవరిలో సెట్స్ పైకి వెళ్తే, పోస్ట్-ప్రొడక్షన్, గ్రాఫిక్స్, ప్రమోషన్స్ అన్నింటినీ కలుపుకుంటే ఈ సినిమా విడుదలకు కనీసం 2027 వరకు వేచి చూడాల్సి రావచ్చు అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే గ్యాప్‌లో రిషబ్ శెట్టి దర్శకత్వం వహించే మరో ప్రాజెక్ట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రం, 'హనుమాన్' సినిమా సీక్వెల్ కావడంతో ఇప్పటికే భారీ బజ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయం సాధించిన 'హనుమాన్' తర్వాత ప్రేక్షకులలో 'జై హనుమాన్'పై భారీ అంచనాలున్నాయి.

# హిందీలో రీమేక్ కానున్న సంక్రాంతికి వస్తున్నాం

తెలుగు బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పుడు బాలీవుడ్‌లో రీమేక్ కానుందంటూ నెట్టింట పలు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో అనీల్ రావిపూడి తెరకెక్కించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం గత సంక్రాంతి 2025 సందర్భంగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది . దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ క్రమంలో చిత్రాన్ని బాలీవుడ్‌లో రీమేక్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు. బాలీవుడ్ రీమేక్ స్టార్ అక్షయ్ కుమార్‌తో సంప్రదింపులు కూడా చేస్తున్నట్టు టాక్ నడుస్తుంది. అక్షయ్ కుమార్ ఇప్పటికే 'భూల్ భులయ్యా 2', 'రౌడీ రాథోర్', 'లక్ష్మీ' వంటి దక్షిణాది రీమేక్‌లతో హిట్ ట్రాక్‌లో ఉన్నారు. అయితే ఇటీవల వరుస ఎ÷-లాపులతో అక్షయ్ కుమార్ కెరీర్ ఒడిదుడుకుల్లో సాగుతోంది. ఈ సమయంలో ఆయన మళ్లీ సౌత్ ఇండస్ట్రీ సూపర్ హిట్ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి కథను ఎంచుకుంటే సేఫ్ జోన్‌లో పడతాడని విశ్లేషకులు కూడా అంటున్నారు. బాలీవుడ్ ట్రేడ్ వర్గాల ప్రకారం, దిల్ రాజు ప్రస్తుతం ఈ సినిమాను హిందీలో నిర్మించేందుకు బాలీవుడ్ మేకర్స్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం . వెంకటేష్ చేసిన పాత్రకు అక్షయ్ కుమార్ సరైన ఎంపిక అని చాలా మంది భావిస్తున్నారు.

తెలుగులో ఈ సినిమా విజయానికి కథ కంటే కూడా వెంకటేష్ టైమింగ్, కామెడీ టచ్, అనిల్ రావిపూడి మేకింగ్ ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే బాలీవుడ్ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథ, స్క్రీన్‌ప్లేలో మార్పులు




చేయాల్సిన అవసరం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటివి లేకపోతే , ఈ సినిమా డిజాస్టర్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్ల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.